REGD NO. A 81. ఏడ్రపతి 0-20 న. పై. 20-12-63 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 51

## దేనిపై మోజు?



ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి శ్రీ కమలా పతి త్రిపాఠీగారికి, 'మీకు రాష్ట్రకాంగ్రెస్ ఉపాధ్యక్షతకావాలా? లేక మంత్రిత్వము కావాలా?' అని అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి వ్రాశాడు. తనకు ఉపాధ్యక్షతేముఖ్యమన్నట్లు, ఆర్థికమంత్రిత్వానికి రాజీనామా వ్రాసి పంపుతున్నాడు శ్రీ త్రిపాఠీ.

ఇది మంత్రిత్వంమీద విముఖతగాదు; ముఖ్యమంత్రిమీద వ్యతిరేకతని మా అభిప్రాయం.

# ముఖ్యమంత్రి భార రాహిత్యం

ముఖ్యమంత్రి డా క్టరు నీలం సంజీవరెడ్డి భార రహితుడవుతున్నాడు. సాధారణ పరిపాలనాశాఖను తప్ప; తనక్రిందవున్న తక్కిన అన్నిశాఖలను వారు తన సహచరులకు పంచిపెడుతున్నారు. ప్రస్తుతం వారు సాధారణ పరిపాలనాశాఖనేగాక; పోలీస్, హోం, శాసనసభలు, ఎన్నికలు, కార్మిక శ్రేయ్, ప్రధానమైనమ శాఖలను నిర్వహిస్తున్నారు. అంతకు ముందు సాంఘిక సంక్షేమశాఖగూడా వీరి అధ్యక్షాననే వుండెడిదిగాని, మధ్యలో దానిని శ్రీ ఎం. ఆర్. అప్పారావుగారికి అప్పగించారు.



చెప్పారు. బహుశా నేడో రేపో అధికార ప్రకటన వెలువడవచ్చు. శాసనసభ నాయకత్వాన్ని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారి కప్పగించారు. లోగడ మద్రాసు శాసనసభలో శ్రీ ఒమండూరు ముఖ్య

—కొరత 7 వ పేజీలో

## బరువు పెరుగుతున్న శ్రీ ఏ. సి.

సామాన్యప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంపొందించుకొనుటకు ప్రతినెలలో పది రోజులపాటు ఒక్కొక జిల్లాలో పర్యటించాలని ముఖ్యమంత్రిగారి వుద్దేశ్యం. దానికి అనుకూలంగా వుండుటకు తన అధికార బరువుభారాలను శ్రీ సంజీవరెడ్డిగారు తగ్గించుకో నిశ్చయించారు. తాను వదలిపెడుతున్న శాఖల పంపకపు వుత్తరువులపై సంతకాలుగూడా చేసినట్లు వారు మద్రాసులో



# జాతిజీవనధారలో ఏకమైన జమీన్ రైతు

## వీడ్కోలు సత్కారసభలో కలెక్టరు శ్రీ రాజగోపాల్ ప్రశంస

కలెక్టరు రాజగోపాల్ గారు ఆంధ్ర విశ్వ విద్యాలయం రిజిస్ట్రారుగా బదిలీ అయిన సందర్భాన్ని పురస్కరించుకొని కలెక్టరుగార్ని "జమీన్ రైతు" వారు, తమ ఆఫీసుకు ఆహ్వానించారు. ఈ సందర్భంలోనే నెల్లూరులోని ప్రముఖ జర్నలిస్టులను కూడా ఆహ్వానించారు. ఒక స్నేహపూర్వకమైన సహృద్భావ సమావేశంగా 18వ తేదీ కూడినసభలో కలెక్టరుగారు పాల్గొన్నారు.



జమీన్ రైతు సంపాదకుడు జమీన్ రైతు అసిస్టెంటు మేనేజింగ్ ఎడిటరు తదితర ఆఫీసు సిబ్బందిని కలెక్టరు గారికి పరిచయంచేసి ఆఫీసునంతా చూపారు. 1930 నుండీ వున్న 'జమీన్ రైతు' పూర్వ సంపుటాలను, ప్రత్యేక సంచికలు వున్న విభాగాన్ని శ్రీ రాజగోపాల్ అత్యంత ఆసక్తితో తిలకించారు. పూర్వసంచికలు తిర

—కొరత 7-వ పేజీలో

ఉచితం! ★ ఊరకే!!

## ఒక చేతిగుడ్డ - ఒక బొమ్మక్యాలెండరు

ఒక డజను అసార్టెడ్ కేకుల కొను ప్రతిఒక్కరికీ యివ్వబడును

క్రిస్మస్ -
క్రొత్తవత్సరం -
సంక్రాంతి -

పండుగల పురస్కరించుకొని ఆకర్షణీయమైన బహుమతులతో విక్రయములు జరుగును. పై పండుగలకు గ్రీటింగు కార్డులుగూడ మావద్ద వున్నవి



★

నిపుణులచే
వెన్న - నేయితో
కేకులు -
బిస్కెట్లు -
రొట్టెలు -
మా వద్ద తయారగును.

★

కేకులలో సుందరమయిన రకాలు కొన్ని

ఆల్మండ్ పేస్టు — పైనాపిల్ — ఫ్లవర్ బ్యాస్కెటు — ప్లాంటేజబంచ్
కస్టర్డు ఫ్రూట్ — డైమండ్ ప్లేట్ — కోకొకొలైలు — స్పాంజ్ కేక్

డజను కేకులపెట్టె
రూ. 3-00

ఉచిత బహుమతులు
15-12-63 నుండి 15-1-64 వరకు

హాస్ హోల్డు బిస్కట్లు కిలో రూ. 4-50


క్రిస్మస్ - క్రొత్తసంవత్సరం - సంక్రాంతి పండుగల సందర్భమున
•••• మా హృదయ పూర్వక అభివందనములతో ••••
క్రిందిచోట్ల తమ బహుమతులను స్వీకరించండి.

పూర్ణ క్యాంటీన్
ట్రంకురోడ్డు.
ఆత్మకూరుబస్టాండు.
శ్రీరాం థియేటరు.

* * *

పూర్ణబిస్కట్ ఫ్యాక్టరీ
సుబేదారుపేట - నెల్లూరు.
టెలిఫోను : 294.

# గూడూరులో గొప్ప ప్రారంభం



# ★ సుందర మహల్ ★

అద్వితీయ కళాకాంతులతో అలరారుచున్న ఆధునిక చలన చిత్ర ప్రదర్శనశాల

## 26-12-63 తేది వైకుంఠ ఏకాదశి మహాపర్వదినమున

ఉదయము 10 గంటలకు ప్రారంభం

## ప్రారంభకులు: గౌ. శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు,

(ఆంధ్రప్రదేశ్ జల-విద్యుచ్ఛాఖామాత్యులు)

అధ్యక్షులు: **శ్రీ పొన్నలూరు కోటారెడ్డి గారు,**

(పురపాలక సంఘాధ్యక్షులు - గూడూరు)

అందమునకు, రసికజనా
నందమునకు నిలయమౌచు నలరారెడు మా
సుందర మహలుకు నిత్యము
అందరు విచ్చేసి పొందుడతులిత ముదమున్.

—మల్లెమాల సుందరరామరెడ్డి,
మేనేజింగ్ పార్టనర్.

****** మా కృతజ్ఞత ******

మా థియేటరును కళాత్మకంగా తీర్చిదిద్దిన ఈ క్రింద పుదహరించిన వారందరికీ ప్రారంభోత్సవ సంతోషసమయంలో మా కృతజ్ఞత వెల్లడిస్తున్నాము.

రూపకల్పన: శ్రీ సి. ఫౌల్స్ - పర్నిచరు: పి. ఆర్. అండ్ బ్రదర్స్, మద్రాస్-7 - ప్రొజెక్షన్, సౌండ్ ఎక్విప్‌మెంటు: ఇంటర్నేషనల్ టాకీ ఎక్విప్‌మెంటు కంపెనీ (ప్రై) లిమిటెడ్, మద్రాస్ - స్ట్రక్చరల్ వర్క్: సంధ్యా ఫౌండ్రీస్ (ప్రై) లిమిటెడ్, మద్రాస్-21 - విద్యుద్దీపాలంకరణ: రామ ఎలక్ట్రికల్ వర్క్స్, నెల్లూరు - పెయింటింగు: జి. రాములు, సికింద్రాబాదు - నిర్మాణ పర్యవేక్షణ: పి. గురునాథం, గూడూరు , వడ్రంగం: ఎం. వేణు, గూడూరు.

# శాసనసభ సమీక్ష

శ్రీ సి. ఐ. హెచ్. రావు

ఆంధ్రప్రదేశ్ శాసనసభా సమావేశాలు సోమవారం దివరలో ముగిశాయి. పంచాయితీలు, సహకార సంఘాల బిల్లులు, వ్యవసాయ విశ్వవిద్యాలయ స్థాపన బిల్లు ముఖ్యమైనవి. మునిసిపాలిటీలబిల్లుసిఫార్సు సంఘానికి (సెలక్టుకమిటీకి) పంపబడింది. ఈ బిల్లు ఎన్నుకోబడిన పురపాలక సంఘాల అధ్యక్షులకు విస్తృతాధికారాలూ, స్థానిక స్వపరిపాలనా సంస్థలుగా సమర్థవంతంగావ్యవహరించడానికి పన్నులద్వారా అదనపు ఆదాయం లభించే సౌకర్యాలు కల్పిస్తుంది. గ్రామదాన్ గ్రామాలబిల్లు వినోబా భావే భూదానోద్యమానికి ప్రోత్సాహకారి కాగలదు. అంతేకాక సంయుక్త సహకార వ్యవసాయ పథకం అమలుకు పరోక్షంగా తోడ్పడగలదు. తెలంగాణా కౌలుదార్ల రక్షణబిల్లు ఆంధ్ర ప్రాంతంలోని కౌలుదార్లకు కల్పించిన రక్షణల మాదిరిగానే, తెలంగాణా కౌలుదార్లకు రక్షణ కల్పించగలదు.

## శాసన సభ్యుల వేతనాలు హెచ్చింపు

శాసన సభ్యుల వేతనాలను నెలకు రు 150 లనుండి రు 250 లకు పెంచుతూ ఆమోదించబడిన బిల్లును ప్రతిపక్షాలకు చెందిన కమ్యూనిస్టు స్వతంత్ర వర్గాలవారు తీవ్రంగా వ్యతిరేకించారు. సామాన్య ప్రజలపై పన్నులభారం పెరిగినందునా, నాన్ గెజెటెడ్ ప్రభుత్వోద్యోగులు గ్రామాధికారులు కోరిన అదనపు కరవుభత్యం, జీతాల స్కేళ్ళ పెంపుదలనూ నిరాకరించి నప్పుడూ, శాసన సభ్యులు తమ జీతాలను మాత్రం ఎక్కువ చేసుకోవడం చూడడానికి వేసబుగానే కనిపిస్తుంది.

శాసన సభ్యులు అవసరం లేకపోతే జీతాలు తీసుకోవాలని నిర్బంధం ఎక్కడా లేదనీ, ఈ చర్చలోకి గాంధీజీ పేరు ప్రస్తావించడం అనుచితమనీ, గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించేవారు బహుకొద్దిమందే వున్నారనీ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

## రాజకీయాల ప్రభావం

ఈసారి శాసనసభలో జరిగిన వివిధ చర్చలలో రాజకీయాల ప్రభావమే ఎక్కువగా వుందని చెప్పాలి. బిల్లులపై సాగిన చర్చలలో ప్రతిపక్షంవారు అధికారపక్షంపై రాజకీయసంబంధమైన దురుద్దేశాలను అంటగడుతూ ఆరోపణలుచేశారు. అదనపు భూమిశిస్తు ఉపసంహరణ, బంజరుభూముల పంపకాలకు సంబంధించిన తీర్మానాలపై జరిగిన చర్చలో కూడా యిదేధోరణి వ్యక్తమైంది. అనధికార తీర్మానాలపై జరిగిన చర్చలలో సుదీర్ఘ చర్చ అనంతరం, అదనపు భూమిశిస్తు

—కొరవ 10-వ పేజీలో


గూడూరు సుందర మహల్ కు మా శుభాకాంక్షలు



# THE CHANDRA FOUNDRIES (P) LIMITED

ENGINEERS & MECHANICS

55, Basin Bridge, Washermanpet, MADRAS-21.


గూడూరు పట్టణములో సర్వాంగసుందరముగ నిర్మింపబడి 26-12-'63 తేది ముక్కోటి పర్వదినమున ప్రారంభింపబడుచున్న ఉత్తమ చలనచిత్ర ప్రదర్శనశాల సుందర మహల్ రామణీయకతను ప్రశంసించుచూ మా హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేయుచున్నాము.

— పై థియేటరుకు Structural Work చేసిన —

చంద్రా ఫౌండ్రీస్ ప్రయివేట్ లిమిటెడ్ - మద్రాసు-21



కుటుంబ నియంత్రణాన్ని అవలంబించండి



తద్వారా ప్రతి ఒక్కరికీ పూర్తి అవకాశాలు లభిస్తాయి

విహారమాత్రం

1. మీ పిల్లలు ఆరోగ్యంగా వుండాలనీ;
2. వారికి సరియైన ఆహారము, విద్య లభించాలనీ;
3. జీవితములో ప్రతి బాలునికీ కావలసిన అవకాశాలు మీ పిల్లలకు కూడా లభించాలనీ;
4. సాఫీగా సాగి పోయే, ఆనందదాయకమైన వైవాహిక జీవితం గడపాలనీ — కోరుకోరూ?

అలా అయితే మీకు సమీపములోవుండే కుటుంబ నియంత్రణా కేంద్రాన్ని సందర్శించి మీ కుటుంబాన్ని పరిమితం చేసుకోవడానికి సలహాపొందండి.


## సూజివీడు అ॥ డి॥ ము॥ కోర్టులో

S C. 757 of 56. E.P. 102 of 61

వెల్లా వెంకటకోటినాగేశ్వరరావు ... —డిక్రీహోల్డరు.

బొమ్మారెడ్డి రాధాకృష్ణరెడ్డి S/o పెదఅప్పిరెడ్డి - సాకిన - కానేపల్లి - గుంటూరుజిల్లా—5-వ జెడ్జిమెంటు డెటర్.

యీ నెంబరు డిక్రీకిబట్టి డిక్రీహోల్డరు అమలు జరుపుచున్న వారంటు అమలు గ్రంథంలో 5-వ జె. డి. ఆర్. కు O. 21, R. 22 నోటీసునిమిత్తము 10-1-1964 తేదికి వాయిదా వేయబడినది. గాన అందుకు 5-వ ప్రతివాదిగారు ఆక్షేపణలు వాయిదా రోజు పగలు 11 గంటకు పై కోర్టువారి యెదుట హాజరై తెలుపుకోవలయును.

—వల్లభనేని పూర్ణచంద్రరావుచౌదరి, డిక్రీహోల్డరు అడ్వకేటు.

## నంద్యాల డి॥ ము॥ కోర్టులో

S. C. No. 612 of 1963


మాళెపాటి మాధవరాయుడు —వాది.

(1) దార మస్తాను S/o జరుబాలిల్ (2) దార బాల్జి S/o శిభామణి ఇద్దరు సాకిన మూడురాళ్లపల్లె గ్రామం బింతల చెరువు మజరా, ఆళ్ళగడ్డతాలూక —ప్రతివాదులు.

ప్రతివాదులకు దావానోటీసు:-

మీరు వాదిపేరట 9-6-62 తేది వ్రాయించి యిచ్చిన ప్రాంసరినోటు బాకీ మొత్తమునకుగాను వాది మీపైన దావా దాఖలు చేసియున్నాడు. అందులకైన మీకు ఆక్షేపణలున్నయెడల 4-1-64 తేది ఉ. 11 గంటలకు యీ కోర్టువారియెదుట హాజరై తెలుపుకోవలసినది. లేనంతట మీ పరోక్షమందు తీర్మానించబడును.

—టి. వెంకటసుబ్బయ్యశెట్టి, వాది అడ్వకేటు.

"ఎవరెస్టు"

సెప్టిక్ ట్యాంకు

స్టాకిస్టులు:-

పొత్తూరు అయ్యన్న శెట్టి,

పరుచూరు సుబ్రహ్మణ్యం కంపెనీ - సంతపేట—నెల్లూరు.


Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P)